క్లుప్తంగా

రేపు 'ఘంటసాల' నాటకం ప్రదర్శన

ఖమ్మంగాంధీచౌక్: తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా మంగళవారం సాయంత్రం 6:30 గంటలకు నగరంలోని భక్త రామదాసు కళాక్షేత్రంలో శ్రీ సాయి సంతోషి నాట్యమండలి సురభి స్టేషన్ ఘనపూర్ వారిచే 'ఘంటసాల' నాటకం ప్రదర్శన ఉంటుందని నిర్వాహకులు పుతుంబాక శ్రీకృష్ణ ప్రసాద్, నాటిక రచయిత, దర్శకులు భాస్కరుని సత్య జగదీష్‌లు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సురభి సింధూరి కొండల్‌రావు సమన్వయం, ఇనపనూని ఇంద్రకుమార్ నిర్వహణలో నాటికను ప్రదర్శిస్తున్నట్లు తెలిపారు.

గో దాణా వితరణ

ఖమ్మంగాంధీచౌక్: దాల్ మిల్లులు, రైస్ మిల్లులు, నగర పెద్దలు, వ్యాపారులు, గోప్రేమికులు అందించిన రూ. 67 వేల విలువ చేసే దాణాను శ్రీ స్తంభాద్రి సేవా సమితి ప్రతినిధులు నగరంలోని ఓం శ్రీ కృష్ణ గోశాలకు ఆదివారం వితరణగా అందజేశారు. సేవా సమితి కన్వీనర్ తూములూరి లక్ష్మీనరసింహారావు, కార్యదర్శి పెనుగొండ శ్రీనివాసరావు, సభ్యులు పల్లా లింగయ్య, సూరినేటి మల్లేశం, సోమారపు సుధీర్‌కుమార్, పులిపాటి సంతోష్‌కుమార్, బజ్జూరి రమణా రెడ్డి, సిరికొండ వెంకటేశ్వర్లు, సూర్యనారాయణ, నాగేశ్వరరావు, నిర్వాహకులు కేసా హనుమంతరావు, చైన్సింగ్ రాజపురోహిత్ పాల్గొన్నారు.

ఉచిత విద్యుత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

నేలకొండపల్లి: తెలంగాణ ఉత్తర విద్యుత్ పంపిణీ సంస్థ వారు అందించే ఉచిత విద్యుత్ ను సద్వినియోగం చేసుకోవాలని నేలకొండపల్లి ఏఈ కె.రామారావు కోరారు. మండల కేంద్రంలో తన చాంబర్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఎస్సీ, ఎస్టీ గృహ విద్యుత్ వినియోగదారులకు ప్రభుత్వం ఆదేశాల మేరకు నెలకు 110 యూనిట్లు ఉచితంగా అందించనున్నట్లు తెలిపారు. అర్హత కలిగిన వారు కుల ధృవీకరణపత్రం విద్యుత్ శాఖ వారికి అందించాలని సూచించారు. మండల కేంద్రంకు రాలేని వినియోగదారులు స్థానిక విద్యుత్ సిబ్బందికి కుల ధ్రువీకరణ పత్రాలను అందించాలని సూచించారు.

'ఎదుగుదల ఓర్వలేక కుట్ర'

ఖమ్మం మామిళ్లగూడెం: తన ఎదుగుదలను ఓర్వలేక కొందరు కుట్రలకు పాల్పడుతున్నారని బీఎస్పీ ఖమ్మం అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్ గౌడ్ ఆదివారం ఒక ప్రకటనలో ఆరోపించారు. మద్దులపల్లి ఊరచెరువుకట్ట దిగువన గల ఎస్ఆర్‌నగర్ వెంచర్‌లో తన నివాసానికి గుర్తు తెలియని వ్యక్తులు నిప్పంటించి, విధ్వంసాన్ని సృష్టించినట్లు తెలిపారు. ఆమంటల ప్రదేశంలో 2,000 వోల్ట్ హైటెన్షన్ వైర్లు ఉన్నాయని, దీనిపై విచారణ జరిపించాలని కోరుతూ రూరల్ పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు.


అక్రమ కట్టడాలను నిలిపివేయాలి

తిరుమలాయపాలెం: మండలంలోని కాకరవాయి సూర్యాపేట రహదారి ప్రాంతంలోని గ్రామకంఠం స్థలంలో అక్రమంగా చేపడుతున్న ఇంటి నిర్మాణాలను వెంటనే నిలిపివేయాలని కోరుతూ ఆదివారం గ్రామస్తులు పంచాయతీ కార్యదర్శికి ఫిర్యాదు చేశారు. గ్రామకంఠం భూమిలో అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్నారని ఈ విషయంపై చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శిని కలిసి విన్నవించారు. దీంతో అక్రమ నిర్మాణాలు చేపడుతున్న వారికి నోటీసులు జారీ చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామస్తులు కొత్తపల్లి శివకుమార్, మధు, కార్తిక్, వేణు, గణేష్ పాల్గొన్నారు.

ఎస్సీ ఉపకులాలకు ఆరు స్థానాలు ఇవ్వాలి

ఖమ్మం మామిళ్లగూడెం: వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఎస్సీ ఉపకులాలకు ఆరు స్థానాలు కేటాయించాలని ఎస్సీ ఉపకులాల హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షుడు బైరి వెంకటేశం మోచి డిమాండ్ చేశారు. ఆదివారం ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... దళిత బంధులో ఉపకులాలకు 40 శాతం కేటాయించాలని డిమాండ్ చేశారు. శ్రీనివాసరావు, సమ్మయ్య, చిందు, చిట్టిమల్లు, నర్సింహారావు, వెంకటేశ్వర్లు, సురేష్, మధు, పాల్గొన్నారు.

ఫిట్స్‌తో యువకుడి మృతి



మృతిచెందిన యువకుడు

ఖమ్మంక్రైం: ఫిట్స్‌తో యువకుడు మృతి చెందిన ఘటన నగరంలోని వన టౌన్ ప్రాంతంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రైల్వేస్టేషన్ పార్కింగ్ స్థలంలో ఫిట్స్ వచ్చి గుర్తుతెలియని యువకుడు(25) స్పృహ తప్పి పడిపోయాడు. గమనించిన ఆటోడ్రైవర్లు 108 వాహనంకు ఫోన్ చేయగా వారు సదరు వ్యక్తిని తీసుకోని వెళ్లి ప్రభుత్వాస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతిఎందాడు. దీంతో మృతదేహాన్ని మార్చురీలో భద్రపరిచారు. దీంతో వన టౌన్ ఎస్సై పి.వెంకటేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని గుర్తించిన వారు 8712659107కు సమాచారం అందించాలని ఎస్సై తెలిపారు.

ఆహ్లాదానికి వెలుగు నింపేలా..

పర్యాటక హబ్‌గా పట్టణ అటవీపార్కు..

- ఏటేటా నాటుతున్న మొక్కలతో అందాలు
- ఆకట్టుకునేలా క్రీడాపరికరాలు
- నేడు హరితోత్సవంలో భాగంగా 4 వేలకు పైగామొక్కలు నాటేందుకు ప్రణాళిక



వెలుగుమట్ల అటవీ పార్కు ముఖ ద్వారం



ఒరియల్ టవర్

ఖమ్మం అర్బన్: పట్టణం అంతర భాగంలో ఉన్న వందలాది ఎకరాల రిజర్వ్ ఫారెస్ట్ భూమిలో పచ్చదనం ఉట్టి పడేలా హరితహారంలో భాగంగా ప్రతీ ఏటా వేలాది మొక్కలు నాటుతూ పట్టణంలోని వెలుగుమట్ల అటవీపార్కు ఒక పర్యాటక హబ్‌గా తయారుచేశారు. ఈనెల 19న తెలంగాణ హరితోత్సవ సంబురాలు నిర్వహించడానికి అటవీశాఖ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేస్తున్నారు. దశాబ్ది సంబురాల్లో భాగంగా సోమవారం వెలుగుమట్ల అటవీపార్కులో సుమారు 4 వేల మొక్కలు నాటేందుకు అటవీశాఖ అధికారులు ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ పాల్గొననున్నారు.

పిల్లలు, పెద్దలకు కాలక్షేపానికి..

అటవీపార్కులో ఆహ్లాదకరమైన ముఖద్వారం, పిల్లలు ఆడుకునేందుకు వివిధ క్రీడా పరికరాలు, కాలక్షేపం చేసే విధంగా హట్, పార్కు మధ్యలో ఎత్తైన గోల్డెన్ ఒరియల్ టవర్, తాడుపై నడక సాగించే సాహసయాత్ర విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. రోజురోజుకు విస్తరిస్తున్న నగరంలో పెరుగుతున్న జనాభాకు అనుకూలంగా సేదతీరేందుకు ఈ పార్కు ఎంతో ఉపయోగకరంగా ఉంది. అటవీ సంపద కనుమరుగవుతున్న తరుణంలో అన్ని రకాల మొక్కలను పెంచడం వాటిని భావితరాలకు అటవీ మొక్కలను చూపించే విధంగా పెంచడంతో పాటు, ఆ ప్రాంతంలో అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తే జిల్లా కేంద్రానికే ఒక తలమానికమైన పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయాలనే ఆలోచనతో దశలవారీగా కొనసాగుతుంది. జిల్లా కేంద్రానికి అతిదగ్గరలో సుమారు 200 ఎకరాలపైగా అటవి భూమి ఉండటం ఆనందించదగ్గ విషయమే అని, వందలాది ఎకరాల్లో పట్టణ అంచునే ఉన్న ఈ భూమిలో పచ్చదనం ఉట్టి పడేలా అభివృద్ధి చేయడంతో నగర ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.



పార్కు మధ్యలో ఉన్న హట్



పిల్లలు ఆడుకునే పరికరాలు

మరింత అభివృద్ధి చేస్తే పెరగనున్న పర్యాటకులు..

పార్కులో సరదాగా కాలక్షేపం చేసేందుకు ప్రతీ రోజు 50 మందికి పైగా, వారాతంతపు సెలవు రోజుల్లో 100నుండి 150 మంది వరకు వస్తుంటారు. ప్రధానంగా వారం మొత్తం ఆదావుడి జీవనం పోరాటం సాగించే వారు సెలవురోజుల్లో కుటుంబంతో కాస్తా సేద తీరేందుకు రీలాక్స్ కోసం వస్తుఉంటారు. పార్కును మరింత అభివృద్ధి చేసి ఖమ్మం-వైరా ప్రధాన రోడ్డునుండి పార్కు వరకు విశాలమైన తారు రోడ్డుతోపాటు, లైటింగ్ ఏర్పాటు చేస్తే పర్యాటకులు రాకపోకలు మరింత పెరిగే అవకాశం ఉంటుంది.

హరితోత్సవం సందర్భంగా ఉచిత ప్రవేశం...

సోమవారం తెలంగాణ ఆవిర్భావ సంబురాల్లో భాగంగా హరితోత్సవం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా సోమవారం పార్కులో ఎలాంటి రుసుము లేకుండానే ప్రవేశం కల్పించినట్లు అటవీశాఖ అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా 4వేలపైగా మొక్కలు నాటుతున్నారు. సంబరాల్లో పార్కులో గడిపే వారికి రోజు వారి వసూలు చేసే రుసం లేకుండానే ఉచిత ప్రవేశం కల్పిస్తున్నారు.

అన్ని రకాల సౌకర్యాలు ఉన్నాయి



పట్టణ పార్కుగా అభివృద్ధి చెందిన వెలుగుమట్ల పట్టణ పార్కుకు రోజు పర్యాటకులు వస్తుంటారు. ఉదయం నుండి సాయంత్రం 6 గంటలలోపు ప్రవేశం ఉండటంతో ఆ సమయంలో రోజువారి 50 మంది వరకు, సెలవురోజుల్లో మాత్రం ఆసంఖ్య రెట్టింపుగా ఉంటుంది. పార్కులో పిల్లలకు, పెద్దలు సరదాగా గడిపేందుకు అన్ని రకాల సౌకర్యాలు ఉన్నాయి. ఉన్నతాధికారుల సూచనలతో పార్కులో అభివృద్ధి, పర్యవేక్షణ సాగుతుంది.

– బి.వేణుమాధవ్, పార్కుసెక్షన్ అధికారి

ఖాళీ పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

ఖమ్మం సహకారనగర్: నగరంలోని టేకులపల్లిలోని డైట్ కళాశాలలో శిక్షణ పొందుతున్న తెలుగు, ఇంగ్లీష్ మీడియం విద్యార్థులకు బోధించేందుకు ఖాళీగా ఉన్న అధ్యాపకుల పోస్టులను భర్తీ చేసేందుకు ఈ నెల 20 నుంచి 30 వరకు దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు డైట్ కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ సోమశేఖర శర్మ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయులు, అర్హత కలిగిన కొత్త అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చని, వివిధ సబ్జెక్ట్‌లకు సంబంధించి 8 పోస్టులు ఖాళీగా ఉన్నాయని పేర్కొన్నారు. ఎంఈడీ, ఏపీఈడీ పూర్తి చేసిన వారు అర్హులని, వివరాలకు 9490002259 నెంబర్‌ను సంప్రదించాలన్నారు.

అలరించిన 'మృత్యుపత్రం'



నాటికలోని సన్నివేశం

ఖమ్మంగాంధీచౌక్: నెల నెలా వెన్నెల కార్యక్రమంలో భాగంగా ఆదివారం నగరంలోని భక్త రామదాసు కళాక్షేత్రంలో ప్రదర్శించిన మృత్యుపత్రం నాటిక ప్రేక్షకులను అలరించింది. చిలకలూరిపేటకు చెందిన మద్దుకూరి ఆర్ట్స్ క్రియేషన్స్‌కు చెందిన కళాకారులు ఈ నాటికను ప్రదర్శించారు. మద్దుకూరి రవీంద్రబాబు రచించిన ఈ నాటికకు వై.భవాని దర్శకత్వం వహించారు. నాటికతో పాటు రాయల్ డ్యాన్స్ అకాడమీ కూచిపూడి నృత్యాలయంకు చెందిన మాస్టర్ సంతోష్ రెడ్డి బృందం ప్రదర్శించిన నృత్యాలు ఆట్టుకున్నాయి. మేయర్ పునుకొల్లు నీరజ, బత్తిన నాగప్రసాద్, బత్తిన నీరజ, దవేంద్ర, అన్నాబత్తుల రవీంద్రనాథ్ కళా సాంస్కృతిక సంస్థ అధ్యక్ష, కార్యదర్శులు మోటమర్రి జగన్మోహన్‌రావు, అన్నాబత్తుల సుబ్రమణ్యకుమార్ తదితరులు పాల్గొన్నారు.

'టీ 9 టికెట్'ను సద్వినియోగం చేసుకోవాలి



టీ9 టికెట్‌ను ప్రారంభిస్తున్న ప్రసాద్

ఖమ్మం మామిళ్లగూడెం: గ్రామీణ, పట్టణ ప్రయాణికుల కోసం 'టీ 9 టిక్కెట్'ను టీఎస్ ఆర్టీసీ ఆదివారం ఖమ్మం సిటీ బస్‌స్టేషన్ డిప్యూటీ ఆర్ఎం బి.ప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ సదుపాయం పల్లెవెలుగు బస్సుల్లో మహిళలు, సీనియర్ సిటిజన్లకు వర్తించనున్నట్లు తెలిపారు. రూ.100లు చెల్లిస్తే 60 కిలోమీటర్ల పరిధిలో రానూ పోనూ ప్రయాణించే వెసులు బాటు ఉంటుందని, ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 6 వరకు మాత్రమే ఈ టికెట్ చెల్లుబాటు అవుతుందన్నారు. 60 ఏళ్ల పైబడిన సీనియర్ సిటిజన్లు ధృవీకరణకు తమ ఆధార్ కార్డును కండక్టర్‌కు చూపించి టి 9 టికెట్ పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో డీఎం శ్రీనివాస్, సీఐ రామయ్య, కంట్రోలర్లు హరిలాల్, రాములు, ఉద్యోగులు పాల్గొన్నారు.

నివాళి..



నివాళులర్పిస్తున్న తమ్మినేని వీరభద్రం

ఖమ్మంరూరల్: మండలంలోని తెల్దారుపల్లికి చెందిన సీపీఎం నాయకుడు, ప్రజా నాట్యమండలి జిల్లా కమిటీ సభ్యుడు వేగినాటి వెంకటేశ్వర్లు(73) ఆదివారం గుండెపోటుతో మృతి చెందగా పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం వెంకటేశ్వర్లు మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తమ్మినేని మాట్లాడుతూ.. వెంకటేశ్వర్లు జీవితాంతం ఎర్రజెండా అభ్యున్నతి కోసం కృషి చేశారన్నారు. నివాళులర్పించిన వారిలో నాయకులు పోతినేని సుదర్శన్‌రావు, నున్నా నాగేశ్వరరావు, వెంకటేశ్వరరావు, వీరభద్రం, రమేష్, అఫ్రోజ్, సమీనా, నంద్ర ప్రసాద్ పాల్గొన్నారు.

పెరిక సంఘం కమిటీల ఎన్నిక



తిరుమలాయపాలెం: ఎన్నికయిన సభ్యులు

తిరుమలాయపాలెం: మండలంలోని గోపాయిగూడెం, తిప్పారెడ్డిగూడెం, పాతర్లపాడు గ్రామాలలో పెరిక సంఘం కమిటీలను ఆదివారం ఎన్నుకున్నారు. సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సత్యనారాయణ, చింతల లింగేశ్వరరావు ఉపాధ్యక్షులు కటకం వెంకటరమణ, గజ్జల వెంకన్నలు హాజరై కమిటీలను ఎంపిక చేశారు. పాతర్లపాడు కమిటీ అధ్యక్ష, కార్యదర్శులుగా బాజా మల్లయ్య, అచ్చ శ్రీను, తిప్పారెడ్డిగూడేనికి నీలం బాబు, అచ్చ ఉప్పలయ్య గోపాయిగూడెం కొంపల్లి సైదులు, బుర్రి నాగేశ్వరరావులతో పాటు కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. బాజ సత్యనారాయణ పాల్గొన్నారు.

ఆటోడ్రైవర్‌పై దాడి

ఖమ్మంక్రైం: నగరంలో త్రీటౌన్ ప్రాంతంలో ఆటోడ్రైవర్‌పై దాడి చేసిన ఘటనపై ఆదివారం కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం .. ఖమ్మం రూరల్ మండలం దారేడు గ్రామానికి చెందిన ఆటోడ్రైవర్ షేక్ కమాల్ పాషా త్రీటౌన్ ప్రాంతంలోని రైల్వే అడ్డా నుంచి ఇంటికి వెళ్తుండగా ఆటోకు ముగ్గురు వ్యక్తులు అడ్డం వచ్చారు. ఈ మేరకు హారన్ కొట్టాడని సల్మాన్, అజీజ్, ఫజల్‌లు కమాల్ పాషాను తీవ్రంగా కొట్టారు. వారు కొట్టిన దెబ్బలకు తీవ్రగాయాలు కావడంతో మరో ఆటోడ్రైవర్లు ఆస్పత్రికి తరలించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సామగ్రి సరఫరా



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న దృశ్యం

ఖమ్మం అర్బన్: దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 20న విద్యా దినోత్సవాన్ని నిర్వహిస్తున్న క్రమంలో ఆ రోజు నుంచి పాఠశాలల్లో రాగి జావ పంపిణీ చేయనున్నారు. దీంతో ఆదివారం నగరంలోని రోటరీనగర్ పాఠశాల నుంచి జిల్లాలోని 50 పాఠశాలలకు 50 రాగి జావా బ్యాగ్‌లను తరలించారు. అదేవిధంగా విద్యా దినోత్సవం పోస్టర్లను ఆవిష్కరించారు. సీఎంఓ రాజశేఖర్, హెచ్ఎం మోత్కూరి మధు, వైరా ఎంఈఓ కె.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

యోగా గురువులకు సన్మానం

ఖమ్మంఅర్బన్: నగరంలోని 14వ డివిజన్ గొల్లగూడెం ఈద్గా మైదానంలో ఈ నెల21 ఇంటర్నేషనల్ యోగాడే సందర్భంగా ఆదివారం యోగాడే సంబురాలు నిర్వహించారు. ఈ సందర్భంగా యోగా గురువులు బోస్, ఝాన్సీలను బార్ అసోసియేషన్ అధ్యక్షుడు దిరిశాల కృష్ణారావుని, కార్పొరేటర్ కురాకుల వలరాజుని సన్మానించారు. యోగా సభ్యులు, కమిటీ సభ్యులు నాగేశ్వరరావు, మల్లయ్య, నాగిరెడ్డి, రాజు, స్వరూప, వాకర్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

ముత్యాలమ్మకు అభిషేకం

ఖమ్మంగాంధీచౌక్: వానలు కురవాలని, భానుడు శాంతించాలని, ప్రజలు సుభిక్షంగా ఉండాలని కోరుకుంటూ నగరంలోని చర్చికాంపౌండ్‌లో ఉన్న ముత్యాలమ్మ అమ్మవారికి మహిళలు ఆదివారం జలాభిషేకం, పాలాభిషేకం చేసి పూజలు నిర్వహించారు. మహిళలు, రజక సంఘ సభ్యులు వేపాకుతో కట్టిన నీళ్ల బిందెలను తలపై ఎత్తుకొని ఊరేగింపుగా వచ్చి అమ్మవారికి జలాభిషేకం చేశారు. రామారావు, రేణుక, సైదులు, చిన్న, ఆనంద్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



అభిషేకం చేస్తున్న మహిళలు

'మిషన్ భగీరథ'తో సురక్షిత తాగునీరు

- వైభవంగా మంచినీళ్ల దినోత్సవం
- తాగునీటి ట్యాంకుల ప్రారంభోత్సవంలో కలెక్టర్, మేయర్



ఖమ్మంమయూరిసెంటర్: తాగునీటి ట్యాంక్‌ను ప్రారంభిస్తున్న కలెక్టర్ గౌతమ్, కేఎంసీ కమిషనర్, మేయర్

ఖమ్మంమయూరిసెంటర్: ప్రభుత్వం మిషన్ భగీరథ పథకంతో సురక్షితమైన తాగునీటిని ఇంటింటికి నల్లా ద్వారా అందజేస్తుందని కలెక్టర్ వి.పి.గౌతమ్, మేయర్ పునుకొల్లు నీరజలు అన్నారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆదివారం మంచినీళ్ల పండగను పురస్కరించుకుని నగరంలోని రమణగుట్ట, నరసింహస్వామి దేవాలయం వద్ద, ఇతర ప్రాంతాల్లో నిర్మించిన ఈఎల్ఎస్ఆర్‌లను సుడా చైర్మన్ బచ్చు విజయ్‌కుమార్, ఖమ్మం మునిసిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభిలతో కలిసి వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా నరసింహస్వామి దేవాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్, మేయర్ మాట్లాడుతూ... ఇప్పటివరకు నగరంలో 7 ట్యాంక్‌లు ఉండేవని, రెండు రోజుల్లో 9 కొత్త ట్యాంక్‌లను ప్రారంభించామని, జూన్ చివరికల్లా దాదాపు అన్ని ట్యాంక్‌లు ప్రారంభించుకోనున్నట్లు తెలిపారు. ఎత్తైన ప్రాంతాల్లో ట్యాంక్‌ల నిర్మాణం చేపట్టినందున గ్రావిటీతో నీరు అన్ని ప్రాంతాలకు అందుతుందని, నీటి సమస్య ఉండదన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు పగడాల శ్రీవిద్యా నాగరాజు, కర్నాటి కృష్ణ, చిరుమామిళ్ల లక్ష్మి, శీలంశెట్టి రమా వీరభద్రం, రాపర్తి శరత్, చామకూరి వెంకటనారాయణ, షేక్ మక్బూల్, పబ్లిక్ హెల్త్ ఈఈ రంజిత్, మున్సిపల్ ఈఈ కృష్ణ లాల్, డీఈలు, ఏఈలు పాల్గొన్నారు.

నేలకొండపల్లి: మండలంలోని వివిధ పంచాయతీల్లో తాగునీటి దినోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. వాటర్‌ట్యాంక్‌లను శుభ్రం చేయటం, చెత్తచెదారం తొలగించారు. గ్రామాల్లో ర్యాలీ నిర్వహించారు. సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వార్డు సభ్యులు, కార్యదర్శిలు తదితరులు పాల్గొన్నారు.

రఘునాథపాలెం: మండల పరిధిలోని రేగులచలక గ్రామంలో మంచినీటి పండుగ దినోత్సవం సందర్భంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించి, మిషన్ భగీరథ ట్యాంకు వద్ద ముగ్గులు వేసి వేడుకలు నిర్వహించారు. ఎంపీడీఓ ఆర్.రామకృష్ణ, తహసీల్దార్ నర్సింహారావు, సర్పంచ్ కొర్లపాటి రామారావు, ఉపసర్పంచ్ నున్నా వెంకటేశ్వర్లు, ఎంపీఓ శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శి సంగీత పాల్గొన్నారు. రఘునాథపాలెం గ్రామంలో నిర్వహించిన ఉత్సవాల్లో సర్పంచ్ గుడిపూడి శారద, ఉపసర్పంచ్ కుందెసాహెబ్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసకుమార్, బిల్ కలెక్టర్ అంజయ్య, సిబ్బంది, నాయకులు గుడిపూడి రామారావు, చింతగుర్తిలో సర్పంచ్ మెంటం రామారావు ఆధ్వర్యంలో వేపకుంట్లలో సర్పంచ్ ధారాశ్యాం, కోయచలకలో సర్పంచ్ మాధంశెట్టి హరిప్రసాద్, శివాయిగూడెంలో సర్పంచ్ ప్రదీప్ తదితరుల ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించి ర్యాలీలు తీశారు.

ఖమ్మంఅర్బన్: నగరంలోని 9వ డివిజన్ రోటరీనగర్‌లో కార్పొరేటర్ జాన్‌బీ, మెప్మా డీఎంసీ సుజాత, అధ్యక్షురాలు జయ, బానోత్ సోని, శోభ సంఘ సభ్యులు తదితరులు వేడుకలను నిర్వహించారు. ట్యాంక్ ఎదుట పార్కు ముఖద్వారం వద్ద ముగ్గులు వేసి మిషన్ భగీరథ నీటి సౌకర్యం తెలిపే విధంగా ముగ్గులు వేసి వేడుకలను నిర్వహించారు.



నేలకొండపల్లి: కోనాయిగూడెంలో..



ఖమ్మంఅర్బన్: ముగ్గులు వేస్తున్న మహిళలు



రఘునాథపాలెం: శివాయిగూడెంలో..

'ఐఐటీ అడ్వాన్స్‌డ్'లో విద్యార్థుల ప్రతిభ..



బి.ప్రవీణ్



బాలాజీ



శివాజీ

రఘునాథపాలెం: ఐఐటీ అడ్వాన్స్‌డ్ ఫలితాల్లో మండలకేంద్రమైన రఘునాథపాలెంలోని తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల ప్రతిభ కాలేజీ విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించి తమ ప్రతిభను చాటుకున్నారని ప్రిన్సిపాల్ ఎం.బాలస్వామి తెలిపారు. కాలేజీకి చెందిన బి.ప్రవీణ్ 63, జె.బాలాజీ 380, డి.శివాజీ 438వ ర్యాంకులు సాధించినట్లు తెలిపారు. ఇవేకాక 500 లోపు నలుగురు, వెయ్యిలోపు ఏడుగురు, 1,500లోపు 12 మంది ర్యాంక్‌లు సాధించినట్లు తెలిపారు. ప్రతిభ కనపర్చిన విద్యార్థులను ప్రిన్సిపాల్‌తోపాటు, డీడీ డేవిడ్, ఐటీడీఏ పీఓ గౌతమ్‌పోట్రులు అభినందించారు.

ఉత్సవాల పేరిట మభ్యపెడుతున్న ప్రభుత్వం

నేలకొండపల్లి: దశాబ్ది ఉత్సవాల పేరిట ప్రజలను మభ్యపెడుతున్నారని టీపీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరరావు ఆరోపించారు. మండల కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. దశాబ్ది ఉత్సవాల్లో మిషన్ భగీరథ ఉత్సవాలు జరపటం సిగ్గుచేటన్నారు. మిషన్ భగీరథతో శుద్ధి చేసిన నీరు ఇవ్వకపోవటం వలనే ప్రజలు తాగటం లేదన్నారు. మిషన్ భగీరథ పథకం ఉండగా ప్రైవేట్ వాటర్ ప్లాంట్ల ప్రారంభాలు చేయడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు.

మాణిక్ రావ్ ఠాక్రేను కలిసిన రాయల..

సీఎల్పీ నేత మల్లుభట్టి విక్రమార్క చేపట్టిన పాదయాత్రలో పాల్గొన్న పార్టీ వ్యవహారాల ఇన్‌చార్జ్ మాణిక్‌రావ్ ఠాక్రే హజరైన సందర్భంగా రాయల నాగేశ్వరరావు కలిసి ఘనంగా సన్మానించారు.

ఆర్థికసాయం

ఖమ్మం వైద్యవిభాగం: తాటి చెట్టు మీద నుంచి జారిపడి మృతిచెందగా గీత కార్మికుడి కుటుంబానికి జాగృత్ ట్రస్ట్ ఆదివారం రూ.10 వేలు ఆర్థిక సాయం అందజేసింది. ముష్టికుంట్లకు చెందిన బంధం నాగేశ్వరరావు చెట్టు మీద నుంచి పడి మృతిచెందగా బాధిత కుటుంబాన్ని ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ కేసగాని రాజశేఖర్ గౌడ్ పరామర్శించి సాయం అందించారు.

ఓటర్ జాబితాపై ఇంటింటి ప్రచారం

నేలకొండపల్లి: ప్రభుత్వ ఆదేశాల మేరకు ఓటరు జాబితా ఇంటింటి సర్వే నిర్వహించారు. ఆదివారం మండలంలోని రాయగూడెం, అప్పలనరసింహాపురం గ్రామాల్లో తహసీల్దార్ దారా ప్రసాద్ క్షేత్రస్థాయిలో ఇంటింటా తిరిగి ఓటరు జాబితాపై సర్వే చేపట్టారు. జాబితాలో ఉన్న పేర్లు చేర్పులు, మార్పులు, మృతిచెందిన వారివి తొలగింపు తదితర విషయాలపై ఓటర్ల ను కలిసి వివరాలు సేకరించారు. బూత్ లెవల్ అధికారులు పాల్గొన్నారు.

ఓటరు నమోదు ప్రక్రియ పరిశీలన

తిరుమలాయపాలెం: ఈ నెల 22 వరకు ఇంటింటి ఓటరు నమోదు, మార్పు చేర్పులు తదితర కార్యక్రమాలు నిర్వహిస్తున్న సర్వే నేపథ్యంలో తిరుమలాయపాలెం నమోదు ప్రక్రియను రిటర్నింగ్ అధికారి దశరథ్ పరిశీలించారు. అధికారులు ,బీఎల్ఓ గీత తదితరులు పాల్గొన్నారు.



నేలకొండపల్లి: సర్వే నిర్వహిస్తున్న తహసీల్దార్



తిరుమలాయపాలెం: ఓటరు నమోదు ప్రక్రియను పరిశీలిస్తున్న ఆర్ఓ దశరథ్